Reg. No. 1118. విడివర్తక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO. Editor : S. SAMBHU PRASAD.

Vol. 30. Andhra Patrika Madras, Saturday, 12-6-43 No. 61

పాంటిలేరియా మిత్రసేనల వశమైనది

ఐరోపాలో ఇటలీకి ప్రథమ పరాజయము

కేవలం విమానదాడులవల్లనే ఈవిజయం కలిగినది

లండను, జూను 11:—

ఇటలీకి సమీపమున నున్న పాంటిలేరియాదీవి పశ్చిమాన్య వ్యవహారములకు ఇటలీ దేశములో ఒకభాగముగా పరిగణింపబడుచున్నది. భీషణమగు మిత్రవిమాన దాడులకు నాకాదళ సంరంభమునకు గురియై కొన్నాళ్లనుండియు అపరిమితనష్టమునకు లోనగుచుండిన ఈ దీవి యిప్పుడు మిత్రసేనల ఆక్రమణముక్రిందకు వచ్చినది. ఈ విజయమును వెల్లడించుటకుగాను మిత్రమండలి ప్రత్యేక ప్రకటన వెలువరచెను. పాంటిలేరియాపతనముతో మొదటి ముప్పది చదరపు మైళ్లు ఇటాలియనుదేశము మిత్రమండలి వశమైనదన్నమాట.

మిత్రమండలి ప్రకటన

లొంగిపోకలసినదని రెండుసార్లు బ్రిటిషు సేనాని పంపిన సందేశమును పాంటిలేరియాలో ఇటాలియన సేన పెడచెవిని పెట్టి చివరకు మిత్రసేన ప్రవేశించగానే లొంగుబాటు తెలిపెనని మిత్రసైనికాధికారవర్గ కేంద్రస్థానము వెలువరచిన ప్రత్యేకప్రకటనలో కలదు.

రెండు సార్లు పంపిన సందేశములకు ఇటాలియనులు తమ అంగీకార భావము సూచించలేదు అందుచేత మిత్రసేన వచ్చి నేడు మధ్యాహ్నం దీవిలో దిగిపోయెను. ఇటాలియనులు కొద్దిగా పోరాటము జరిపిరి. గాని 20 నిమిషములలోనే మొదట పట్టుకొనదలచిన స్థలముల నన్నిటిని మిత్రసేన పట్టుకొనగలిగెను. మిత్రసేనకు వలసినన్ని త్రాయిజరు డిస్ట్రాయరు యుద్ధనౌకలు విమానములు మద్దతుగా నుండెను. దీవి సంపూర్ణముగా స్వాధీనమైనది.

పాంటిలేరియాలో 15 వేలకన్న ఎక్కువ శత్రుసేన లేకుండెను.

ఈ దీవి తమచేతిలోనికి రాగానే మిత్రమండలివారు వేలకొలది పైకములను, చాలా టాయలను ఈ దీవికి నావలపై చేర్చిరి. ఈ నావలపై బాంబులు వేయుటకు జర్మను విమానములు వచ్చినవికాని ఒక్క నావపైనను నష్టపరుపగలుగలేదు.

విజయమున కచ్చగా మిత్రవిమానములే కారణము

అన్నీ అమర్చినదానిలో అత్తిగారువేలు పెట్టినట్లు మిత్రసేన చివ్వరకు వచ్చినదే కాని ఈ దీవిని లొంగదీసినవి అచ్చగా విమాన దళములేనని చెప్పవచ్చును. కడచిన 15 రోజులలో పాంటిలేరియాపై పడిన బాంబులతూకము, ట్యూనిసియాలో అన్నిచోట్లను మేసెలపొడుగున పడిన బాంబులతూకముతో సమానము. కొండమీద ఇటాలియనులు ఫిరంగులను అమర్చియుండిరి. నేలమీద వచ్చు మిత్రసేనపైన కొండలపై నుండి ఫిరంగిగుండ్లు క్రేల్చవచ్చునని ఎంతో ఆశపడిరి. కాని వారు అనుకొనినరీతిగా జరిగినది. ఈఫిరంగిపంక్తులు, మిత్రవిమానములపైకుండిపేసిన బాంబులవల్ల నేస్థానాలైపోయెను. కొండలే పెట్టని కోటలకలె నున్నవని సంతృప్తిపడి అక్కడ శత్రువు బలమైన రక్షణలను ఏర్పరిచెనుండి కష్టపడి భూసైన్యమునకు దుర్భేద్యముగా ఏర్పాటు చేసికొనగా చివరకు పైనుండి విమానములు బాంబులువేసి వాటిని తీర్చివేసెను. ట్యూనిసు బిజర్టులలోవలెనే ఇక్కడి కోటలను యెన్నో మర్మములతో నిర్మించిరి. కాని అక్కడవలెనే ఇక్కడను అవి కేవలము నిరుపయోగమయ్యెను. పాంటిలేరియా విమానాశ్రయము బాంబులధాటికి మొట్టమొదటనే పాడగుటవల్ల శత్రువిమానములకీ దీవిలో నిలుచుటకు సకియైన స్థావరము లేకపోయెను. తర్వాత లేవులోనున్న శత్రువావలన్నియు ధ్వంసమయ్యెను. తర్వాత శత్రుఫిరంగి పంక్తులవంతు వచ్చెను. అమెరికను ఆకాశదుర్గము అద్భుతముగా పనిచేసినది.

గొప్ప విజయము

మిత్రమండలికి పాంటిలేరియాలో చేకూరిన విజయము చరిత్రాత్మకముగా చెలయగలదు. దాడిజరుపు విధానమును ఆలోచించుటలోను దానిని కొనసాగించుటలోను విమానబలమును కేంద్రీకరించుటలోను మిత్రమండలి చాలా చాకచక్యము కనబరచెను.

నేలమీద పోరాటము కష్టతరమే యుండెడిది

నేలమీద పోరాటములు జరుగవలసియున్నచో, బలమైన పర్వత రక్షణలు కల ఈ దీవిని ఆక్రమించుట కెంత గొప్ప మిత్రసేనకైనను అంతశ్రమలు పట్టెడిదే. అదితెలిసియే మిత్రమండలి అచ్చగా విమానబలము చేతనే విజయము సాధించెను.

పాంటిలేరియా పతనమువల్ల లాభములు

రెండవారములు బాంబుదెబ్బలు తినితిని ఇక తినలేక పాంటిలేరియా లొంగిపోవుటవల్ల మిత్రమండలికెట్టి లాభములు కలగునదియు రాయిటరు ప్రత్యేక విలేఖరి చర్చించుచున్నాడు.

పాంటిలేరియానుండి మిత్రసేన సిసిలీ దీవిపైకి చూడవచ్చును. సిసిలీ ఇక్కడికి 65 మైళ్లదూరము మాత్రమే.

పాంటిలేరియా విమానాశ్రయమును బాగుచేసికొని ఆచ్చట విమానములనుంచి సిసిలీ సార్డీనియాలపై మిత్రమండలి, విమానదాడులను తీవ్రతరమొనరించును.

పాంటిలేరియా పడిపోవుటవల్ల ల్యాంపుడిసాలోని శత్రుబలము ఒంటరిగా చిక్కిపోయినది. ల్యాంపుడిసా దెబ్బకు పడిపోవును. పాంటిలేరియా లేకుండ ల్యాంపుడిసా చేతిలోనుండుటవల్ల శత్రువుకు కలుగు ప్రయోజనమేదియులేదు. కాబట్టి దానిని పడిపోయినదానితో సమానముగానే ఎంచుకొనవచ్చును. లక్ష్యపెట్టవలసిన ఆవశ్యకత లేదు.

పాంటిలేరియాలో నున్న ఇటాలియను నాకాదళము మధ్యధరా సముద్రములో అటువైపుగా పోవు మిత్రనావలను ముంచుచుండెడి. ఇక అటువంటి భయముండదు. ట్యూనీసియానుండి సిసిలీవరకు గల మధ్యధరా సముద్రభాగమున మిత్రమండలి ఆధిపత్యము నెలకొల్పబడినదని చెప్పవచ్చును.

పాంటిలేరియాలో మిత్రమండలి తన జలాంతర్గాములనుంచి శత్రునావలను యుద్ధనౌకలను ముంచుచుండగలదు. ముంచి నాకాదళ కేంద్రముగా ఈ దీవి అక్కరకు వచ్చును.

ఇటాలియను నాకాదళము రెండుగా చీలిపోయినది. ఇటలీ పడమటి సముద్రమగు టిర్హేనియను సముద్రమునున్న ఇటాలియను నాకాదళము ఇటలీకి ఆగ్నేయమున అయోనియను సముద్రమునున్న ఇటాలియను నాకాదళము పాంటిలేరియా సిసిలీలమధ్యనున్న సముద్రమార్గము గావచ్చి ఇకసంధింపజాలవు. ఈసముద్రభాగమున పాంటిలేరియాలోనున్న మిత్రనాకాదళము తన ఆధిక్యతను నుంచుకొనుగా స్థాపించుకొనగలదు. ట్రిర్హేనియన అయోనియను సముద్రములు మధ్యధరాసముద్రభాగములు) ఇటాలియను నాకాదళములు కలిసికొనదలెననచో సిసిలీ ఇటలీలమధ్య ఇరుకైన మెస్సీనా సముద్రమునుండ పోవలెను. ఇది అనుకూలమైన మార్గముకాదు.

హిట్లరు మరణయోగం

జర్మను చరిత్రకారుని జోస్యం

వాషింగ్టన్, జూన్ 1:—

ఎమిల్ లాల్విస్ అనే జర్మను గ్రంథకర్త హిట్లరును గూర్చి చెప్పిన జోస్యం అమెరికా ప్రభుత్వ విదేశాంగ కమిటీవారు నేడు ప్రకటించారు. హిట్లరు త్వరలోనే హత్య గావించబడును. తనవారి చేతులోనే అతడు మరణమును పొందును. జంకర్లే ఇందుకు పూనుకొందురు. వీళ్లు తమ రాజుల ఎడల ద్రోహము చేయుటలో శేర్వడిసినవారు. ఈ జంకర్లే మిత్రమండలితో స్నేహము చేసుకొనుటకు స్థిరమనుచురు. జర్మనుసేనానులు అంతరించిపోవాలి. వాళ్లు నిర్మూలింపబడని యెడల జర్మనుజాతి తిరిగి పగసాధించుకోవలెనని కలవరిస్తు ఉంటుంది. జర్మనీపై మిత్రమండలి సాగించుచున్న విమానదాడులవల్లనే జర్మనుప్రజలు చాలా వరకు విపత్పరిస్థితిలోకి రాగలరు. జర్మనీపై దండెత్తవలసిన పనిలేదు.

భారతీయులకు అట్లాంటికు ఛార్టరు హక్కులు

మిత్రమండలి రాజ్యాల పూచీపొందలండనులో సంఘస్థాపన

లండను, జూను 11:—

ప్రపంచంలో అన్నిదేశాలలోని ప్రజలకు అట్లాంటికు ఛార్టరులో తెలుపబడిన హక్కులన్నియున్ను లభిస్తాయి. అని అట్లాంటికు ఛార్టరులో గ్రంథస్థం గావింపబడినది. గనుక దీనిలో తెలుపబడిన హక్కులన్నియున్ను యిండియాలోని ప్రజల కందరికిన్నిహూడా లభిస్తాయి. అని మిత్రమండలిదేశాలవారందరున్ను గారంటీ చేయుటకును ప్రపంచంలో అన్నిదేశాలవారున్నుహూడా భారతదేశస్వాతంత్ర్యమును గుర్తించేలాగు చేయుటకును లండనులో ఒక అంతర్జాతీయసంఘం "కాన్సలుఫరు దియి టర్నేషనలు రికన్స్టిక్షను ఆఫ్ యిండియాను యిండిపెండెన్సు" అనే పేరుతో యేర్పరచబడెను.

పార్లమెంటు లేబరుపార్టీకి చేరిన యేడుగురు సభ్యులున్ను కాన్కెలు విశ్వవిద్యాలయంలో వెనుక పోలిటిక్సు ప్రొఫెసరుగా పనిచేసినప్రొఫెసరు జార్జి కాటలిగారున్ను ఈ సంఘస్థాపనను సంబంధించిన ప్రకటనలో సంతకాలు చేశారు. (ప్ర. వి.)

నెట్రల్ అసెంబ్లీకి అడ్జర్నమెంటు నోటీసులు

న్యూఢిల్లీ, జూన్ 11:—

భారత రక్షణ చట్టం 26 వ నిబంధన అరెస్టుకు అమున్న విషయము, జిన్నాకు గాంధీ వ్రాసిన ఉత్తరం పంపని విషయము రాబోయే సెంట్రల్ అసెంబ్లీ సమావేశానికి నోటీసు ఇచ్చిన తొమ్మిది అడ్జర్నమెంటులో రెండు విషయములై యున్నవి. కిండో తీర్మానానికి సర్దార్ శాంతిసింహగారు నోటీసు ఇచ్చారు.

మిగిలిన 7 అడ్జర్నమెంటు తీర్మానాల కర్తా ఎం. ఎ. కాశ్మీగారే. ఫెడరల్ కోర్టు తీర్పు అనంతరం డిటెన్యూలను భారతప్రభుత్వము విడలకపోవటం, దేశంలో అత్యవసర విషయాల సందర్భాల్లో శాసనాలను చేసే అధికారం ప్రభుత్వం వదులుకొని వైస్రాయికి ఆర్డినెన్సులు చేసే అధికారం వప్పజెప్పి తూర్పోటం ప్రతిష్టంభనను పరిష్కరించలేక పోవడమూ గాంధీజీని ఏ జాయింటుకు చూడటానికి వీలు లేకుండా చెయ్యటమూ, దేశంలోని అన్న వస్త్రాలిడ్డిని, విచారణసంఘంవారి ఎదుట పెట్టకుండా ప్రజలను అన్యాయంగా నిర్బంధమునందుంచటం, ఈ ఈ విషయాలపై అడ్జర్నమెంటు తీర్మానాలకు కాశ్మీగారు నోటీసు ఇచ్చారు.

సంపాదకుల స్థాయిసంఘ సమావేశం

న్యూఢిల్లీ, జూను 11:—

అ. భా. వార్తాపత్రికల సంపాదకుల సమావేశాధ్యక్షులు వచ్చే స్థాయిసంఘ సమావేశం జులై 14, 15 తేదీలలో బొంబాయిలో జరుగునుందని కన్వీనరు సాహనీగారు తెలుపుతున్నారు. రాష్ట్రీయ కన్వీనర్లు తమ తమ సభ్యులు జరుపుకొన్న ఎజెండాలో ఏ ఏ విషయాలు చేర్చవలెనో ఆలోచించుకొనదగును. ఈ సూచనలు చేరినవిమీదట ఎజెండా తయారయ్యాక, మామూలు ఎజెండా సభ్యులకు పంపబడును.

ఒరిస్సా అసెంబ్లీ

కటకం, జూన్ 11:—

ఒరిస్సాఅసెంబ్లీ సోమవారం జూన్ 28 వ తేదీన సమావేశమౌతుంది. రాష్ట్రంలోని ఆహారస్థితినిగూర్చి రెండు రోజులు చర్చకు ఏర్పాటు చేయబడింది.

ఇటలీ భవిష్యత్ రాజ్యాంగం

ఇటలీప్రజలే నిర్ణయించుకొనవచ్చును

రూజ్‌వెల్టు అధ్యక్షుని ప్రకటన

వాషింగ్టను, జూను 11:—

అమెరికా సంయుక్త రాష్ట్రముల అధ్యక్షులను రూజ్‌వెల్టుగారు పాంటిలేరియాలో మిత్రమండలి విజయమందిన సంగతిని వెల్లడించిరి. అమెరికను సేనాని యగు ఈసెన్‌హోవరుగారు పాంటిలేరియాపైన తెల్లజెండా లెగరుచున్నట్లు తమకు వర్తమానము పంపెననిరి. తర్వాత ఇటలీ అనుసరింపదగిన రాజకీయమను మార్గమును వివరించుచు ఇట్లు చెప్పిరి:—

"పాంటిలేరియాలో ఇటాలియను సేన త్రాగుటకు నీరుకూడ లేకుండ చివరకు పట్టుపడెను. ఎక్కువ కష్టనష్టములు లేకుండానే ఈముఖ్యమైన దీవిని సంపాదించితిమి. ఈ సమయమున ఇటాలియనులకు హితబోధగా ఒకమాట చెప్పుట యుక్తము. ఇటలీపై బ్రిటిషు అమెరికను బలములు యుద్ధము సాగించుటకు కారణము ఇటలీ నియంతయగు ముస్సోలినను అనుసరించిన అరకతవక విధానమే యూరోపులో తన పూర్వపు కొన్నత్యమును ఘనతను ఇటలీ తిరిగి అనుభవించవలెనని మేము గాఢముగా వాంఛించుచున్నాము.

ఇటలీప్రజలు బాధ్యులుకారు

ఇటలీదేశపు ప్రస్తుత అవస్థకు కారకులు ఇటాలియను ప్రజలుకారు. ముస్సోలినీయను అతని అనుచరులను ఇటలీని ఈ దశకు దించిరి. తనసొంత అధికార వైభవమును హెచ్చుచేసికొనుట కొరకు తన దేశమును యుద్ధము లోనికి దీసి ముస్సోలినీ తంత్రాంపము సాగించుచున్నాడు.

ముస్సోలినీ ఫాసిస్టుపార్టీ అన దుష్టులకు ఇటాలియను ప్రజలు మద్దతుగానున్నట్లు నాటుచున్నాడే కాని అది నిజముకాదు.

ముస్సోలినీ ప్రభుత్వము తొలగునటకు ఇటలీతో యుద్ధము సాగించుటకన్న మిత్రమండలికి గత్యంతరములేదు.

ఇటాలియనులకు అభయము

ముస్సోలినీ ప్రభుత్వము అంతమొందితే ఇటలీనుండి జర్మనులు జారిపోయినానాడు ఇటాలియను ప్రజలు తమకిష్టమువచ్చినట్టి ప్రభుత్వమును ఏర్పాటుచేసికొనవచ్చును."

రూజ్‌వెల్టుగారు చేసిన ఈ విజ్ఞప్తి సమయోచితముగా నున్నదని కాంగ్రెసుసభ్యులు హర్షించిరి. దక్షిణపు కొనవనుండి మొదలుపెట్టి ఇటలీని జయించుటకు సెనుకటిశతాబ్దములలో జరిగిన ప్రయత్నములు విఫలమయ్యెను, కనుక ఇప్పుడును అది కష్టసాధ్యమైన పనిగానే పరిగణించవలెననియు, దండప్రయోగమునకు ముందు ఇటాలియనులకు సౌమ్యముగా చెప్పి మాటమంచిదియా సెనేటు సభయొక్క విదేశాంగ వ్యవహార స్థాయిసంఘ సభ్యులగు కామన్‌గా రభిప్రాయపడిరి. సిసిలీ సార్డీనియాలను కూడ పాంటిలేరియాలవలె విమాన సముజ్జృంభణము వల్లనే వశపరచుకొనవీలుకలదని సెనేటు సభ్యులగు సుస్కీగారు తెలిపిరి.

రష్యా :

జర్మను విమానాశ్రయాలధ్వంసం

700 రష్యను విమానములు పాల్గొన్నవి

మాస్కో, జూను 11:—

విమాన యుద్ధములు పోను పోను తీవ్రమగుచున్నవి. జర్మనువిమానములు రష్యను పట్టణములపై దృష్టినిసన్నుచుండగా, రష్యను విమానములు పట్టణములపై దృష్టిమాని జర్మను విమానములకు వాసస్థానమగు విమానాశ్రయములను అటకాయించుచున్న ఈ కార్యములో సుమారు 700 విమానములు నిన్న పాల్గొనినట్లు సోవియటు ప్రకటనలో కలదు. చాలా శత్రువిమానములు విమానాశ్రయములలో నాశనమైయుండును.

జర్మను విమానదాడులు

గోర్కి, బాల్టావు యాలోస్లావు పట్టణముల మీదకు జర్మను విమానములు వచ్చెను. గోర్కి సమీపమునసే చాలా శత్రువిమానములు నెదరగొట్టబడెను. మిగత కొంత శత్రువిమానములు వేసిన బాంబులవల్ల నష్టము కలుగలేదు.

యూక్రేయిలో లిసిచాన్స్కు ప్రదేశమునను, మాస్కోరంగ దక్షిణభాగమున పెలెస్కువద్దను నేలమీదను కొద్ది పోరాటము జరిగెను.

నమ్మెలు అణచుటకు శాసనం

అమెరికా ప్రతినిధులసభలో ఆమోదం

వాషింగ్టన్, జూను 11:—

యుద్ధపరిశ్రమలలో సమ్మెలు అణచేశాసనమును ప్రతినిధులసభ 219-129 ఓట్లతో ఆమోదింపబడెను.

రాజీరాయబారాలు భగ్నమైనవి

సమ్మెధాటం కుదురుట దుర్లభమని తోచినందున తాము రాజీ రాయబారాలనుండి ఉపసంహరించుకొనుచున్నట్లు అమెరికను బొగ్గుగనుల యజమానులు యూనైటెడుగనుల కార్మికసంఘంవారికి తెలిపిరి.

హారాల్డు ఇక్కు ప్రకటన

మున్నిత బొగ్గుగనుల పనివారు గత వారము 5 రోజులు సమ్మెచేసినందుకు వారిపై విధింపబడు జరిమానాలను తప్పకొనేందుకు ఆయా గనుల ప్రభుత్వపు మేనేజరుతో మాట్లాడి ఏర్పాటు చేసుకొనే అవకాశమివ్వబడినట్లు వ్యవసాయశాఖ కార్యదర్శి హారాల్డు ఇక్కుగారు నిన్నరాత్రి ప్రకటించిరి. జరిమానాలను అధికేపిస్తూ అలబామాలోని కెంటుగనులపనివారు సమ్మెప్రారంభించిన మీదట యిస్తగారు యీ ప్రకటన గావించిరి. గట్టి బొగ్గుపనివారి కంట్రాక్టులో జరిమానా విధించేమరకు లేకుండే కారణమున అట్టి పనివారికి జరిమానా విధింపబడ్డదని అధికారులు తెలిపిరి.

దాడి నెదుర్కొన సన్నాహాలు

నార్వే స్వీడనులలో రక్షణ ఏర్పాటులు

విమానదాడులవల్ల సిసిలీకి నష్టములు

స్టాకహోం, జూన్ 11:—

"బర్లినరు బోయెర్సను టీటింగు" అను జర్మను పత్రికకు రోమునగర విలేఖరి యిట్లు వ్రాసెను:—

ఇటలీపైకి దండయాత్ర సాగింపబడుటనే భయముచేత శ్రేష్టమైన ఇటాలియను సేనలు రష్యాలోను, ఫ్రాన్సులోను, గ్రీసులోను యుద్ధాభిలషణంల ఇటాలియనుసేనలు ఇటలీకిస్తాప్రాంతాలకు పంపబడెను.

జర్మను కంట్రోలులో ఉన్న "బ్యూయెర్స్లరు జీటంగు" అను పత్రిక యిట్లు వ్రాసెను.

"మధ్యధరాసముద్రంలో శత్రుసేనలను దండయాత్రకై తీసికొనివచ్చెడినావలు నిర్ధంగా ఉంచబడినవి.

కోర్నీషి జీటంగు అను జర్మను పత్రికకు ఆ పత్రికయొక్క రోమునగర విలేఖరి యిట్లువ్రాసెను:—

ఇటలీ కోస్తాప్రాంతాలలో రహదారి సర్రిగా సాగుటలేదు. చాలా కష్టంగాఉంది. ఇటలీ దక్షిణప్రాంతములనుండి ఇటలీ మధ్యప్రాంతములకు పరిస్థు, ఖారగాయలు రవాణాలు అగుటకు వీలులేకుండ రవాణా రహదారులన్నీ చెడిపోయి నానాధ్వంసంగా ఉన్నాయి.

సిసిలీకి కలిగిన నష్టము

బోయెర్సను జీటంగు అను జర్మను పత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

సిసిలీమీదకు మిత్రవిమానాలు దాడి ఇటలీ బాంబులు వేయుటవల్ల, సిసిలీలోని ఒకపట్టణంలోని ఇండ్లకు గ్యాసు సప్లయి లేకుండా పోయింది. కురాయి నీళ్లుగాని, విద్యుచ్ఛక్తి సప్లయిగాని గత ఆరురోజుల నుంచీ లేకుండా పోయింది.

ఇటలీదేశము ఎట్లాగైనా నిలువబడిపోరాడగల దని జర్మను ప్రజలకు జర్మను పత్రికలు ధైర్యవచనములు చెప్పుచున్నవి. ఈ విమానదాడులలో ఇటలీ ప్రజలు లొంగిలోబడిపోయి, ఆక్రమణ సన్యాసం చేయడం కేవలము మిత్రద్రోహముగా ఉంటుందని ఇటలీ ప్రజలకు తెలియును, అని కోల్నీషి జీటంగు అను జర్మను పత్రిక వ్రాయుచున్నది. ఇదివరకు కంటె ఇప్పుడు ఇటాలియనులు యుద్ధాని కక్కువ తయారుగా ఉన్నారని బోయెర్సను జీటంగు అను జర్మనుపత్రిక వ్రాయుచున్నది.

నార్వే, స్వీడెను సరిహద్దులలో బందోబస్తులు

యూరోపు ఖండంలోని రూటరు విలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు:—

స్వీడెను - నార్వే సరిహద్దుల ప్రాంతాలలో కూడా జర్మనులు చాలా బందోబస్తులు చేస్తున్నారు. నార్వే ముఖ్యపట్టణమైన ఆస్లో నగరమునకు పోయేరహదారులన్నింటి మీదను దుర్గములు నిర్మింపబడుచున్నవి. దుర్గనిర్మాణ ప్రకరణులు వారు చాలవరకు జర్మనీనుంచి అచటికి వచ్చిరి.

ఇప్పుడు జర్మనీలోని అనేక ఫ్యాక్టరీలలో రష్యనులు, ఫ్రెంచివారు, బెల్జియను ప్రజలు కార్మికులుగా పని చేస్తున్నారు. ఫ్రాన్సునుంచి వాలంటీరు వశనులు ఎక్కువగా రప్పింపబడుచున్నవి. ఆల్సెను లోరెయిను ప్రాంతమునుండి విశేషముగా ఫ్రెంచివారు జర్మనీలో పనులు చేయుటకై పంపబడుచున్నారు.

గత జనవరి మాసములో 20 వేల మంది జర్మనీకి పంపబడిరి. అనేక గ్రామాలు ఇప్పుడు పూర్తిగా ఖాళీ అయిపోయినవి.

డెన్మార్కులో కుట్రలు

డెన్మార్కులో జర్మనీకి ప్రతికూలముగా కొన్ని కుట్రలు రహస్యముగా జరుగుచున్నవి. అందువల్ల యీ కుట్రలను కుట్రదారులను అమాకీయటకై గూఢచారులను పోలీసువారు 700 మందియున్ను అమాకీలను తీయగల 70 పోలీసు అన్వేషకులను జర్మనీనుంచి డెన్మార్కుకు పంపవలసినదని డెన్మార్కులోని జర్మను అధికారులు జర్మనీప్రభుత్వాన్ని కోరియున్నారు.

ఇంగ్లీషు ఛానెలు సముద్రతీరంలో విమానాచల సన్నాహములు

స్టాకహోం, జూను 11:—

జర్మను నాకాదళశాఖోద్యోగి యగు రియరు అడ్మిరలు లూయెజోగారు ఇట్లు చెప్పిరని స్వీడెనులోని ఆఫ్టెనుబ్లాడెటు అను పత్రిక యిట్లు వ్రాసెను:—

జర్మను విమానాలు వేసుదూయుటకై పోగా, ఇంగ్లీషుఛానెలు సముద్రతీరపు రేవులలో బ్రిటిషువారినావలు చిన్నచిన్నవి. అయినోపాఖండంమీదకు దండయాత్ర సాగించుటకు తయారుగా ఉంచబడియున్నవి. కాని అంతమాత్రంచేత దండయాత్ర చాలా సమీపిస్తోందని చెప్పలేము. ఎందుచేతనగా, అటువంటి చిన్ననావలు జట్లుజట్లుగా ఇదివరకే అనేకపర్యాయములు ఆ రేవులలో కన్పించుచుండెను.

పశ్చిమోత్తర జర్మనీ హాలెండు ఫ్రాన్సులపై బాంబులు

లండను, జూను 11:—

అమెరికను బరువుబాంబర్లు యీవారాళ మధ్యాహ్నం పశ్చిమోత్తర జర్మనీపైదాడి చెడలేనని అధికారికత్వ ప్రకటింపబడెను మరు 200 పైగా అమెరికను విమానాలు నిన్న పగటిపూట విల్‌హెల్మ్స్‌హేవెన్, పస్చీజెక్ రేవులు బాంబువేసెను. 8 బాంబర్లు తిరిగి రాలేదు. అనేకబాంబర్లు పై రెండురేవులలో జలాంతర్గాముల స్థావరాలపై దెబ్బతీసెను. లక్ష్యాలపై బాంబులుపేలుట కానవచ్చెను. శత్రువిమానాలు ప్రతిఘటించెను. ఆ పోరాటంలో అనేక శత్రువిమానాలు నష్టమయ్యెను.

పోరాటవిమానాలు ఫ్రాన్సు, హాలెండు లమీద కూడా దాడిపడి మూడుశత్రువిమానాలను నాశనమొనర్చెను. జీబ్రూగ్ లక్ష్యాలపై బాంబులువేయబడెను.

సిలుకు చీరెలు రు. 12-8

ప్రశస్తమైన మా పెళ్లిచీరెలు మీకు తృప్తికరముగా నుండును.

నూలు చీరెలు రు 12-8 కు అమ్ముచున్న యీ రోజుల్లో ఆదేశగకు సిల్కు చీరెలు గలవు.

పెళ్లిచీరెలు, అందమైన జెనారస్ చీరెలు, క్రొత్త డిజైనులు మంచి అంచులని యిపుడే వచ్చినవి.

ఖరీదులు రు. 12-8 మొదలుకొని కలవు.

BENARES SAREE MUSEUM

191 మౌంట్ రోడ్ (అంజుమాన్ ప్రక్క) మద్రాసు.

THE "WARSHAH" "HINDUSTAN" COLD-STARTING CRUDE OIL ENGINE



కొనుటకు ఖర్చు తక్కువ. పనిచేయించుటకు ఖర్చు తక్కువ.

పంపింగుయంత్రములు, పిండిమరలు, వడ్లమిల్లులు, నూనెమిల్లులు వగైరాల డ్రైవింగుకు కొద్దిపవర్ యూనిట్ గల హిందూస్థాన్ ఇంజన్లు శ్రేష్ఠమయినవి.

MARSHALL SONS & CO (INDIA) LTD

CALCUTTA · BOMBAY · MADRAS · CAWNPORE · KARACHI · LAHORE · RANGOON

EDUCATIONAL

స్త్రీలకుక్లాసులు. బెనారస్ హిందూ యూనివర్సిటీ అడ్మిషన్ పరీక్ష. తెలుగు విద్వాన్, హిందీ, సంగీతం, నాట్యం, పెయింటింగు, చేకారితెం, యితర వృత్తులు నేర్పబడును. హాస్టలు సౌకర్యము కలదు. ఆంధ్ర మహిళాశ్రమ, మైలాపూరు, మద్రాసు.

క్రదిరిలో ది 15–6–1943 నుంచి మూడు, నాల్గు ఫారములను పెట్టుటకు పబ్లిక్ ఇన్‌స్ట్రక్షను డైరెక్టరుగారు దయతో అనుమతి నొసంగిరి. ఈ తరగతులకు 1943 జూలై 1 వ తేదీకిరకు విద్యార్థులను చేర్చుకొనబడును.

అనంతపూరు జిల్లాబోర్డు ఆఫీసు, 9–6–1943. } పి. లక్ష్మయ్య, ప్రెసిడెంటు.

WANTED

WANTED ASSISTANT SECRETARY for the Andhra Chamber of Commerce. Only graduates with knowledge of Economics need apply stating qualifications and previous experience and salary acceptable before 17th instant to the PRESIDENT, ANDHRA CHAMBER OF COMMERCE, LTD., No, 9, ARMENIAN ST., G. T., MADRAS.

అ మ్మ కము

ఒక ఫేర్ బేరిన్ బాయిలరు 120 వర్కింగు ప్రెషరు. కటింగు 732 చిమ్నీతో సహా మంచి వర్కింగు ఆర్డరులో నున్నది. దీనికి సంబంధించిన మార్కులు క్రాసు కాంపౌండు స్టీము ఇంజను. రిపల్యూషను 80. వివరములకు

వాకాటి సంజీవిశెట్టి,
పుస్మాను సాహేబుపేట, నెల్లూరు.

జ్యో తి ష ము

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీల్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీల్ల కవరుసహా పంపుటకు రు 1/8/- సంగీర ఫలితం నెలవారీ రు 1/12/-. పండిత నేమాని సోమేశశర్మ, కాకినాడ.

—: జాతక ఫలములు :—

జననతేది, జననకాల ఘడియలు, ప్రస్తుత వయస్సుతో 3 అరచేసుల ముద్రలు పంపినచో జాతకుని ఆయుర్భాగ్యములు; కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదను. 5 ప్రశ్నలకుగాని, 1 సంవత్సర మాసవారీ ఫలములకుగాని రు 1-4-0 అగును. ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము, (తణుకు) తూర్పుగోదావరిజిల్లా.

స్త్రీలు పురుషులను ఎట్లు వశ పర్చుకొందురు

స్త్రీ పురుషులు తమతోటివారి ఆదరణ ఎట్లు బడయగలరు

మీ కాలేయమునుంచి ప్రేగులలోనికి అరుదినము రెండుపింట్లు పైత్యరసము స్రవించునదో, మీరు తినిన ఆహారము మీ ప్రేగులలో కుళ్లిపోవును. ఇది మీ శరీరమునంతను చెరచును. మీ నాలుక, చర్మము పచ్చ పడును, మొటిమలు లేచును, కాంతివిహీనమైన కళ్లు, శ్వాస దుర్గంధమగుటయును, రుచి తప్పును, అపానవాయువు ఉత్పన్నమగును, తలతిరుగుడు, తలనొప్పి మొదలగునవి ప్రాప్తించును. మీరు చూచుటకు అసహ్యముగాను, దుర్వాసన గలవారగుదురు. దీర్ఘరోగులగుదురు. ప్రతివారు మీ పక్కనుంచి వెళ్లిపోదలంతురు.

నిరేదనకారులు పనిచేయవు. యేలన అని ప్రేగులకొసలను మాత్రము కదల్చును. అరిమీలో కుళ్లిన కల్మషమును పోగొట్టదు.

పైత్యరసమునుమళ్లా ప్రవాహమే యాక్రుళ్లిన కల్మషమును పోగొట్టును. ఈ పైత్యరసమును ఎక్కువగా స్రవింపజేయు హానిరహితమైన మూలికల టెనరసే కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు. కార్టర్సులో రసభస్మము లేదు. హానిరహితమయిన మూలికలసారమే గలదు. మీరు మీ అందమును తిరిగి సంపాదించుకొనవలెనన్న కార్టర్సు లిటిల్ లివర్ పిల్సును. నేటినుంచి ఆ విధానము ననుసరించి సేవించుడు. CARTER 40 H

గంటలపంచాంగం

స్వభాను సం॥ జ్యేష్ఠ శు॥ దశమి 1943 సం॥ జూన్ 13 ఆదివారం

అ॥ న సా 6-9 హస్త ఉ 8-80 వర్జ్యం సా 4-52 ల 6-30 కు.

శు॥ ఏకాదశి జూన్ 14 సోమవారం

సా॥ ఏ సా 5-54 చిత్త ఉ 9-18 వర్జ్యం మ 2-56 ల 4-55 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ జ్యేష్ఠ శు॥ నవమి శనివారము

38 ఏండ్ల అమోఘసేవ!

1905 సంవత్సరం జూన్ 12 తేదీ, ఏ సుముహూర్తాన స్థాపించారో అమహామహులు, ఆ విశుద్ధ వర్తనుడు, ఆ స్థితప్రజ్ఞుడు గోపాలకృష్ణ గోకులుడు, ఈ 38 సంవత్సరాలూ నిరంతరాయంగా, నజీవంగా, నవనవోన్మేషంగా వర్ధిల్లుతూనే వుంది భారతసేవా సంఘం (సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటి.) ఏ మహదాశయాలైతే ఈ సంఘాన్ని ప్రతిష్ఠించటానికి సంస్థాపకులను ప్రేరేపించనో ఆ ఆశయాలే నేటికీ ఈ సంఘ నిర్వాహకులకు ఆదర్శాలై వుండటం ఈ సంస్థయొక్క విశిష్టలక్షణం. ఈ సంస్థ శ్రద్ధవహించని, వహించి వో పినంత సేవ చేయని ప్రజాహితకార్యమంటూ లేదు. రాజకీయ, ఆర్థిక, కార్మిక సాంఘికోద్యమాలు, గ్రామోద్ధరణ, హరిజనోద్ధరణ, సంఘసంస్కరణ, విద్యాభివృద్ధి, కామనివారణ, పత్రికానిర్వహణ, వొక్క టేమిటి అభివృద్ధిదము లైన, ప్రజాభ్యుదయకారకములైన సమస్త వ్యాపారాల్లోనూ ఈ సంఘం చూపుతూ వుంటే శ్రద్ధాభక్తులూ, సేవాతత్పరతా ప్రశంసించతగ్గవి. ఇంతకూ, ఇంతటి కార్యభారాన్ని వహించే ఈ సంఘసభ్యులసంఖ్య 26 కి మించలేదు. 'ఏ సంస్థకైనా సంఖ్యాబలం బలం కాదు. ఆ సంస్థ తాలూకు సభ్యుల సచ్చారిత్రమే ప్రధానం' అని గాంధిమహాత్ముడు ప్రకటించిన సిద్ధాంతం ఈ సంస్థపట్ల సర్వాత్మనా వర్తించి తీరుతుంది. రాజకీయాది వివిధశాఖల్లోనూ ఈ సంఘసభ్యులు గత సంవత్సరంలో చేసిన కృషి అమోఘమైంది. జాతి, మత, కుల వివక్షతలను పాటించక ప్రత్యేక మే వొక్క రాజకీయశక్తికిగానీ కట్టు పడక, సర్వతోముఖంగా నిస్వార్థమైన దేశసేవ, ప్రజాసేవ, సంఘసేవలను చేసినందుకుగాను ఈసంఘ సభ్యులను అభినందించవచ్చు. ఎన్నదగిన ప్రజోద్యమా లన్నిట్లోనూ ఈ సంఘంవారు శ్రద్ధ వహించుతున్నప్పటికీ, ఈ సంస్థ విశేషించి నగరాల్లోనూ, పెద్దపెద్దపట్టణాల్లోనే గాని గ్రామాలకు, పల్లెలకూ వ్యాపించలేదు. అత్యధిక సంఖ్యాకులు గ్రామవాసులైన భారతప్రజా సామాన్యానికి ఈ సంస్థను మరింత సన్నిహితంగా చెయ్యటానికి ముందు ముందు నిర్వాహకులు మార్గాన్వేషణ చెయ్యాలని కోరుతున్నాం.

శుభారంభము

ఒక్క దెబ్బ అయినా తిరిగి కొట్టకుండానే, పాంటిలేరియా దీవి లొంగిపోయింది. శత్రుసేనలు తెల్ల జండాలు చూపించిన పిమ్మట, మిత్రసేనలు చెప్పదగిన ప్రతిఘటన ఏ మాత్రమూ లేకుండా, ఆ దీవిలో దిగి రక్తపాత రహితంగా ఆక్రమించినవి. ఒకనెలలోజు విమానములనుండి బాంబులతోను, యుద్ధనౌకలనుండి ఫిరంగి గుండ్లతోనూ కొట్టిన దెబ్బలతో, చెట్టున పండిన పండులాగా తుదకీ దీవి మిత్రరాజ్యముల చేతుల్లో పడింది. మిత్రసైనికనాయకుల వ్యూహ నిర్మాణ ప్రతిభావిశేషాలకు ఇంతకంటె నిదర్శన మేమి కావాలి.

పాంటిలేరియా, లాంపుడూసా దీవులు చాల చిన్నవనుమాట నిజమే; అచ్చట శత్రులకు తగినంత విమానబలంగాని, సైన్యంగాని లేదు. వీని అన్నిటికంటెను ముఖ్యమైనది పాంటిలేరియాలో మంచినీళ్లు లేవు. ఇటలీనుండి తెచ్చుకుంటే మంచినీళ్లు తాగినట్టు, లేకపోతే మానినట్టు. అక్షరాజ్యాలందుచేతనే ఈ దీవిని రక్షించుకోగలమనే ఆశ వదలి, అందుకు తగిన ప్రయత్నాలుచేయలేదు. కాని వారు దీనిని నిలుపుకుంటే, మధ్యధరాలో మిత్రనౌకాబలాలకు ప్రక్కలో బల్లెంగా వుండేది. బ్రిటనుకు మధ్యధరాలో మాల్టా ఎట్టిదో, ఇటలీ కచట పాంటిలేరియా అట్టిది. మూడువత్సరాల నిరంతరం విమానదాడులకు గురిచేసి కూడా, మాల్టాను అక్షరాజ్యాలు సమీపించ లేకపోయినవి. కన్నెత్తి చూడ లేకపోయినవి. కాని మిత్రరాజ్యాలు మాత్రం ఇపుడు ఒక్కనెలలో పాంటిలేరియాను ఆక్రమించుకోగల్గినవి.

శత్రువు లీదీవిని రక్షించుకోడానికి ప్రయత్నించకపోవడంవలన, మధ్యధరాలో గూడ అక్షరాజ్యాలు మిత్రనౌకావిహారదళ బలమును ప్రతిఘటింపజాలని శిథిలావస్థయందున్నవనియు మిత్రబలాలు ఇటలీ తీరమున గాని, మధ్యధరా ఉత్తరతీర ప్రదేశములలో గాని, సేనల దింపుట కెక్కువ ప్రతిబంధకముండదనియు స్పష్టమగుచున్నది. ఈ దాడిసాగించుటకు ముందు ఇంకను సిసిలీ మొదలగు దీవులను గూడ ఆక్రమించుటకు ప్రయత్నింపవచ్చును. సిసిలీ మిత్రస్వాధీనమైన యెడల, అచటనుండి ఇటలీకి ఒకరేటెట్టు. ఆంగ్లో-అమెరికా దేశములు ఈ వేసవియందు ప్రారంభించుటకు వాగ్దానమొనర్చిన ఐరోపాపై దండయాత్ర కిది శుభారంభము.

అంతర్జాతీయ ఆహారసమావేశం

ప్రొ॥ గంగూలీ అభిప్రాయం

లండను, జూను 11:—

'తక్కువ ఉత్పత్తిద్వారా హెచ్చుధరలను రెచ్చగొట్టడం పరిత్యాజ్యమని అధికార ప్రతినిధులంతా ఆమోదించటం ముఖ్యమైనది' అని డా॥ గంగూలీగారు హాట్ స్ప్రింగ్సులో జరిగిన అంతర్జాతీయ ఆహార సమావేశంపై తమ అభిప్రాయాన్ని చెప్పారు.

పదిహేనేళ్ల క్రితం భారత వ్యవసాయ వృత్తిగురించి రాయల్ అగ్రికల్చరల్ కమిషనువారి రొక నివేదికను సమర్పించారు. ఆ కమిషనుకు ప్రస్తుత వైస్రాయే అధ్యక్షుడుగ నుండెను.

వ్యవసాయ సమస్యలన్నిటి సందర్భంలో హాట్ స్ప్రింగ్స్‌లో గావించబడిన నిర్ణయాలు ఆ నివేదికలో కనిపించును. వ్యవసాయోత్పత్తి, సౌష్ఠవమైన వ్యవసాయ బుణపద్ధతి గ్రామీణ విద్య, రవాణాగట్లు మార్కెటింగు, భారతప్రజల అభివృద్ధి దెందిన జీవన ప్రమాణముల గురించి, ఈ నివేదికయందు సూచనలు గావింపబడెను. అయితే ఈ మార్గాల గాంచిన అభ్యుదయం మాత్రం పూజ్యం అని గంగూలీగారు వ్రాసారు.

ఫ్రాన్సు సేన సంపర్కణం

ఫ్రాన్సు పాలకవర్గంలో భేదాభిప్రాయాలు

ఆల్జీర్సు, జూను 11:—

నేడువ యం ఫ్రెంచి పరిపాలకవర్గము సమావేశంకాలేదు. ప్రతిష్టంభన యథాప్రకారంగానే ఉంది. గాలీసేనానియన్ను జిరోసేనానియన్ను నేడు అధికారరీత్యా కలిసికొని మాట్లాడలేదు. కాని వారిద్దరూ ఇష్టాగోష్ఠిగా మాట్లాడుకొనుచున్నారని కొన్ని వదంతులు కలవు. ఈ విషమ పరిస్థితులనుగూర్చి అల్జీయర్సులోని పత్రికలు ఏ మియు వ్రాయలేదు. ఇంతలోనే ఉభయపక్షములవారికి చీలికలు ఏర్పడుననే మాటలు లేవు. ఈ ఆదివారము లోగా పరిపాలకవర్గకమిటీ సమావేశంకాదు ఈ ప్రతిష్టంభనను తొలగించుటకు రెండు మూడు రోజులలో ప్రయత్నాలు జరుగును. జిరోసేనానికి సేనలమీద ఆధిపత్యమున్న ఫ్రెంచిసేనల పునర్నిర్మాణ కార్యవ్యవహారములో గాలీసేనానికి అధికార బాధ్యతయున్ను యిచ్చబడిన దుదల ఉభయులకూ మధ్య తగాదా పరిష్కారం కాగలదు.

గాలీసేనాని రాజీనామా

గాలీసేనాని రాజీనామా ఇచ్చినాటనుండి కాని అతని సహచరులందరూ అందుకు ఆమోదించలేదు. పరిపాలకవర్గపు కమిటీతో జిరోసేనాని ఇష్టాగోష్ఠిగా నేడు మాట్లాడెను. గాలీసేనాని, జిరోసేనాని, కౌర్టూసేనాని, ఫిలిప్పుగార్ల ఇష్టాగోష్ఠి సంభాషణయున్ను నేడుదయం జరిగెను.

జిరోకు దిగాలి లేఖ

గత బుధవారం రాత్రి గాలీసేనాని జిరోసేనానికి స్నేహభావంతో ఉత్తరం వ్రాసెను:—

ఫ్రెంచి సైన్యంలో చాలామార్పులు చేయబడవలెననియు, చాలామంది సైనికోద్యోగులను తొలగించవలెననియు గాలీసేనాని ఆ ఉత్తరములో కోరెను. ఈ ప్రకారంగా జరుగకపోతే గాలీసేనాని రాజీనామా యిస్తాడనే బెదరింపు ఆ ఉత్తరంలో కాన్పించుచున్నయున్నవి. ఈ ఉత్తరముయొక్క నకళ్లు పరిపాలక వర్గపుకమిటీసెంబర్లకు పంపబడెను. ఈ విధంగా సైనికాధికారులను తొలగించుటకై గాలీసేనాని ఫ్రెంచి సైనిక వ్యవహారశాఖకు అధిపతిగా నియమింప బడవలెనని గాలీసేనాని కోరెను.

ఫ్రెంచిసేనలలోని ఏయే సైనికోద్యోగులు తొలగించి వేయబడవలెనో గాలీసేనాని తన యిష్టప్రకారము నిర్ణయిస్తానన్నీ, తాను నిర్ణయించిన ప్రకారంగానే తొలగింప బడవలెననిన్నీ గాలీసేనాని కోరుచున్నాడు. ఫ్రెంచిసేనలో కొంతమార్పు, కొంతసంస్కరణం జరుగవలెనని అందరూ అంగీకరించారు. కాని, గాలీసేనాని నిన్న యించినవారిని మాత్రమే తొలగించవలెననుట తగాదాబాహుళ్యంగా ఉంది. ఉత్తరాఫ్రికా యుద్ధంలో సరిగా యుద్ధం చెయ్యని ఫ్రెంచి సైనికోద్యోగులు 179 మంది తొలగింపబడిరి.

జిరోసేనానికూడా ఫ్రెంచిసైన్యమును సంస్కరించవలెనని అనుచున్నాడు. కాని, నిదానంగా యీ మార్పులను సాగించవచ్చునంటాడు. చాలామంది సైనికోద్యోగులు జిరోసేనాని పక్షమునే ఉన్నారు. ప్రస్తుత పరిపాలకవర్గములో 4 గురు సైనికాధికారులు ఉన్నారు. వీరు చర్చలుచేయుటకు అలవాటుపడినవారు కారు.

అర్జంటైను ప్రభుత్వం

అమెరికా బ్రిటను జపానుల అంగీకారం

బోనోఅయిర్సు, జూను 11:—

బ్రిటిషు అమెరికా మిత్రదేశాల ప్రభుత్వాలు యీ వారాన్ మధ్యాహ్నం రామిరెజ్ ప్రభుత్వాన్ని అంగీకరించునని తెలుస్తున్నది.

కొత్త అర్జంటైను ప్రభుత్వాన్ని అంగీకరించుటకు బ్రిటిషుప్రభుత్వం నిశ్చయించినది.

జపాను ఒప్పదల

అర్జంటైను కొత్త ప్రభుత్వమును జపాను నేడు అంగీకరించెను.

అమెరికా ప్రభుత్వం అర్జంటినా ప్రభుత్వమును అంగీకరించెను.

రియోనిర్ణయాలు అనుసరింపబడును

1942 సంవత్సరంలో జరిగిన రియో సమావేశ నిర్ణయాలను కొత్త అర్జంటైను ప్రభుత్వం అనుసరించునని దలుపబడినందున బ్రిటిషుప్రభుత్వము కొత్త ప్రభుత్వాన్ని ఒప్పుటకు నిశ్చయించెను.

బ్రిటిషు రాయబారి కెల్లీగారి వారాన మధ్యాహ్నం అర్జంటైను విదేశాంగ మంత్రి సెనార్ స్టోర్నీగారిని కలిసికొని మాట్లాడెదరని ఎంచబడుచున్నది.

విచీ ప్రభుత్వపు అమోదం

మాంటివీడియో, జూన్ 12:—

విచీ ప్రభుత్వము పరాగ్వేరాన్ ప్రభుత్వము అర్జంటైను కొత్త ప్రభుత్వాన్ని ఆమోదించినట్లు యిక్కడ యీ వారాన్ రాత్రి తెలిసెను.

ఫిన్లండు - అమెరికా వైషమ్యము

నాజీలకోరిక ఫిన్లండు నెరవేర్చును

వాషింగటను, జూను 12:—

రష్యా యుద్ధరంగానికి నాజీలకు సహాయార్థం ఫిన్లండు తన సేవలను పంపుటకు నాజీ ప్రభుత్వనిర్బంధమువల్ల అంగీకరించెను. ఫిన్లండుయొక్క సాహచర్యం అమెరికాకు ఇష్టములేదు. ఫిన్లండులోని అమెరికనురాయబారి హెలింటాంకు ఫిన్లండునుండి వెడలిపోయి ప్రస్తుతం ప్రక్కనున్న స్వీడెను రాజ్యంలోని స్టాకుహాంలో నగరమందున్నాడు. ఫిన్లండు-అమెరికా వ్యవహార సంబంధములు విషమించి తెగిపోయేటట్లుగా ఉన్నవి.

చైనా యుద్ధం :

హూపేపరగణాలో యుద్ధము

చుంకింగు, జూను 11:—

హూపేపరగణాలోని వాంగ్చియా చాంగుపట్టణమును జైపానీసేనలు ఆక్రమించెను. పీపింగు, హాంకో రైలు మార్గాని కిది పడమర గా వుంది.

రాత్రి ఆపట్టణవీధులలో పోరాటం జరిగెను. 800 జపాను సైనికులు మరణించిరి. సమీపంగా ఉన్న యింగ్సాను నగరములోనికి కూడా జైపానీసేనలు ప్రవేశించెను. అచటి జపానుసైనికుల బారాకీచులు తగులబెట్టబడెను.

యాంగ్జేనదికి దక్షిణంగా ఉన్న వాయాంగుకు ఉత్తరంగాఉన్న ఊచిలో వద్ద జపానుసేన ఎదురుదాడి సాగించుచున్నది.

యుద్ధసేవకు చేరిన అమెరికను స్త్రీలపై అనీతి ఆరోపణలు

వాషింగటను, జూను 11:—

యుద్ధసేవకు చేరిన అమెరికను స్త్రీలకు సంతానసిద్ధోత్పాదనాలు సఫలయి చేయుటకు యుద్ధశాఖ ఆమోదించెనను ఆరోపణలు అట్టి అమెరికను స్త్రీల ప్రవర్తనలు అనీతికరమైయున్నట్లు ప్రబలియున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని యుద్ధశాఖ కార్యదర్శి స్టిమ్సన్ గారు ఖండించిరి.

పోటీపరీక్షలు

న్యూఢిల్లీ, జూను 11:—

ఇండియన్ ఆడిట్ అకౌంట్సుశాఖ మిలిటరీ అకౌంట్సు శాఖ రైల్వే అకౌంట్సు శాఖలలో ఉద్యోగులుగా చేరదలచువారికి పోటీపరీక్షలు మదరాసు కలకత్తా బొంబాయి లాహోరు అలహాబాదు డిల్లీలందు రాబోవు నవంబరులో జరుగును.

కోటిరెడ్డిగారికి పెరోలు

మదరాసు, జూను 12:—

కె. కోటిరెడ్డిగారు, యిపుడు పెరోలులో విడుదలై యున్నవారికి మరి మూడు నెలలు పెరోలుపై విడుదలై యుండుటకు గడువొసంగబడిరి.

సి.పి. సుబ్బయ్యగారు (కొయంబత్తూరు) వేలూరు జైలునుండి 15 రోజులు సెలవుపై విడుదల చేయబడిరి.

ఉద్యోగుల మార్పులు

జె. వి. బ్రౌనుగారు ఐ. సి. ఎస్. ప్రావిన్సియలు సెంట్రలు ట్రాన్సుపోర్టు కంట్రోలరుగ నియమింపబడిరి.

పి. కృష్ణమూర్తిఅయ్యరుగారు డిఫెన్సులోనున్న కమిషనరుగ నియమింపబడిరి.

ఎస్. ఎల్. నరశింహాచారిగారు, అసిస్టెంటు లెక్చరరు, రాజమండ్రి ఆర్ట్సు కాలేజి కెమిస్ట్రీ లెక్చరరుగ నియమింపబడిరి.

సి. ఎస్. నారాయణస్వామి అయ్యరుగారు అనంతపురం కాలేజి ఫిజిక్సు లెక్చరరుగ నియమింపబడిరి.

ఇ. వెంకటేశంగారు, బాకాశీ లెక్చరరుగ 8 సం॥ ల వరకు జూలయి 15 నుండి నియమింపబడిరి.

శ్రీ॥ వేదాంతం వెంకటకృష్ణయ్యగారు

కాకినాడ, జూన్ 11:—

స్థానిక ప్రముఖులు డా॥ వేదాంతం వెంకటకృష్ణయ్యగారు యీవారాన స్వర్గంకాలం దివంగతులైరి.

శ్రీయుతులు జన్మస్థలము బాపట్ల. ఎం. బి. బి. ఎస్. పరీక్షలో అగ్రగణ్యులుగ ఉత్తీర్ణులై కాకినాడలో ప్రాక్టీసు పెట్టిరి. వీరివారైన రోగులకు వీరు డబ్బుతీసుకొనకుండ చికిత్స చెయ్యటమే కాకుండ వారిని ఇంట్లో పెట్టుకొని ఆహారాది సదుపాయములు కూడ చేయుచుండుటవల్ల వీరి కీర్తి శీఘ్రవ్యాప్తి గాంచెను. కాకినాడ మునిసిపాలిటీ ఉపాధ్యక్షులుగా పనిచేసి చాలా మంచి పేరు సంపాదించుకొనిరి. కాంగ్రెసు కొరకు వీరు చేసిన త్యాగము నిరుపమానము.

కొన్నాళ్లనుండి వ్యాధితో బాధపడుచు చికిత్సకోసం ఇటీవల మద్రాసుకూడవచ్చిరి (స్వ. వి.)

జిల్లాల ఎగుమతి నిషేధం తీసేయాలి

ద. ఇ. వాణిజ్యసంఘం విన్నపం

మదరాసు, జూను 11:—

జిల్లాలలో ఒకజిల్లానుండి యింకొకజిల్లాకు సరకు ఎగుమతి నిషేధం తొలగించాలని ద. ఇ. వాణిజ్యసంఘంవారు మదరాసు ప్రభుత్వమువారిని కోరిరి.

సప్లయిలు విక్రయాలు జిల్లావారీగా నిర్బంధించుటవల్ల భూస్వాములను వారి భూములనుండి, కర్షకులను ఖాతాదారులనుండి, ఉత్పత్తిదారులను కొనుగోలుదారులనుండి, పరిశ్రమికుని ముడిపదార్థములనుండి వేరుచేయుచున్నారనియు, బెంగాలు, బీహారు, అస్సాం, ఒరిస్సాలలో రాష్ట్రమును సంస్థానములు కలసి వ్యాపారంసాగించుచున్నవనియు, అట్లా సంస్థానాలనుకూడ చేర్చుకోకపోయినా, మదరాసు రాష్ట్రంలో అన్నిజిల్లాలమధ్య స్వేచ్ఛగ రవాణా సాగనివ్వాలనియు, అందువలన బియ్యం సప్లయి పరిగానుంచగలదనియు, వాణిజ్య సంఘంవారు తెలిపిరి. రవాణాసౌకర్యాలు లేనిచోట్ల ప్రభుత్వంవారు కొంతవరకు నిల్వయుంచాలనిరి.

మదరాసు కలక్టరు ఆఫీసు మూసుమూసుంచక, తెరిగి దీనిపోరుకి తీసుకురావలెనంచినదనిరి.

మద్రాసుకు బియ్యం సరఫరా

మదరాసులోనున్న చవుకధర దుకాణాలకు కలక్టరుగారు దినానికి 30 బస్తాల బియ్యం విక్రయించుటకై యిస్తున్నారు. జూను 15 వరకి మొత్తం 80 చవుక దుకాణాలు పనిచేయగలవు. ఈ దుకాణాలలో పెర్మిటుచీట్లు గలవారే కొనుటకు వీలుండును. మధ్యతరగతి ప్రజలకుగూడ యిలువంటి పెర్మిటులు యిస్తారని తెలియచున్నది.

బెజవాడ నెల్లూరులనుండి 40 వాగనుల బియ్యం మదరాసునకు వస్తున్నదని ఏ ఎస్. ఎం. రైల్వే డి. టి. ఎస్. కలక్టరుగారికి నిన్న టెలిఫోనుద్వారా తెలిపిరట.

నేడు మదరాసునకు సుమారు 1000 బస్తాలు ఉప్పుడుబియ్యం వచ్చినవి. ఇవి ట్రిప్లికేసు స్టోరుద్వారా విక్రయించబడును. బెజవాడ వైపునుండి 40 వాగనులుగల పైమలుగూడ్సురైలు బియ్యంతో వస్తున్నది.

కార్పొరేషను సభ

చెన్నపురిలో బియ్యము మున్నగు ఆహారపదార్థముల కొరతచేత నువాటి హెచ్చు ధరలకలిగిన కష్టపరిస్థితులను ఆలోచించి మితమైన ధరలకు ఆహారపదార్థాలు ప్రజలకు దొరుకునట్లు ప్రభుత్వము ఏర్పాటు చేయాలని కోరేందుకు కార్పొరేషను ప్రత్యేకసభ సమావేశ పరుచవలె 12 మంది సభ్యులు మేయరుకు నోటీసు యిచ్చిరి. ఇందుకుగాను జూను 29 వ తేదీన కార్పొరేషను ప్రత్యేక సభను మేయరు ఏర్పాటు చేయియున్నారు.

ఆహారవిషయచర్చ

బొంబాయిలో సోమవారం జరుగనున్న ఆహారవిషయ సభలో పాల్గొనుటకు మదరాసు ప్రభుత్వం తరఫున అన్నైజరుహుసేనుగారును, సివిలుసప్లయిను కమిషనరు సాక్టు గ్రోవుగారును నేడుసాయంకాలం బొంబాయిబోయెదరు. కొచినునుండి దివాను డిక్సనుగారు కూడ వెళ్లిరి.

పెట్రోలు కూపనుల దుర్వినియోగం

మదరాసు, జూను 11:—

